క్లుప్తంగా

రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

టెక్కలి: టెక్కలి కో–ఆపరేటివ్ సొసైటీ పరిధిలో రైతులు రుణాలను రెన్యువల్ చేసుకోవాలని పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, సీఈఓ పీఎస్ఎన్ దాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 31లోగా 7 శాతం వడ్డీ చెల్లించి రుణాలను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఆధార్, బ్యాంక్ అకౌంట్ , 1బీ జిరాక్స్, రెండు ఫొటోలు, ఫోన్ నంబరుతో సొసైటీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు 'బిగ్‌హెల్ప్'


వస్తువులను అందజేస్తున్న దాతలు

సంతబొమ్మాళి: నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పేద విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు వివిధ రకాల వస్తువులను శనివారం హెచ్ఎం.భానుప్రకాష్ చేతుల మీదుగా అందజేశారు. కాస్మొటిక్ వస్తువులు, దుస్తులు, దుప్పట్లు, కొత్త దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సి.వి.రాజా, బిగ్ హెల్ప్ డైరెక్టర్ ఎల్.జయకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అరుణ్‌కుమార్, అసిరినాయుడు, రమేష్, లావణ్య, సూర్యనారాయణ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు అందజేస్తున్న పేరాడ తిలక్

సంతబొమ్మాళి: నౌపడ బీసీ బాలుర వసతిగృహానికి చెందిన 90 మంది విద్యార్థులకు కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని చెప్పారు. నాడు–నేడు పనులతో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పిలక బృందాదేవి, పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ బి.సుధాకర్, నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామూర్తి, వార్డెన్ ఎస్.ఆనందరావు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి సాయం


ఉమకు సాయం అందిస్తున్న సేవా సమితి సభ్యులు

వజ్రపుకొత్తూరు: రెయ్యిపాడు గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధి బాధితురాలు ఉమ అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న కొమరల్తాడకు చెందిన ఉద్దానం అభ్యుదయ సేవా సమితి ప్రతినిధులు శనివారం రూ.10వేలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. సేవా సమితి అధ్యక్షుడు టి.లక్ష్మణరావు, సేవా సమితి సభ్యులు మహేష్, డి.పాపారావు, సీహెచ్.శ్రీను, కె.మోహిని, జి.ఉమ, రోహిణి, టి.సీత పాల్గొన్నారు.

నేడు ఒరియా మైనార్టీల ఆత్మీయ సమావేశం

కవిటి: మండలంలోని వింధ్యగిరిలో ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం కుఠారిచండీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లా ఒరియా మైనార్టీ కులం ఆత్మీయ సమావేశం, వనభోజన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఉత్తరాంధ్ర ఒరియా మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒరియా భాష మాట్లాడే అన్ని మైనార్టీ కులాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న సుజాత, తులసీదాస్

ఇచ్ఛాపురం: పట్టణంలోని స్వర్ణభారతి విద్యాసంస్థల ఆవరణలో శనివారం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఇచ్ఛాపురం ప్రభుత్వోన్నత పాఠశాల, రత్తకన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల, శాంతినికేతన్ పాఠశాలల జట్లు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. ఈదుపురం జెడ్పీ హైస్కూల్ జట్టు ప్రత్యేక బహుమతి సొంతం చేసుకుంది. విజేతలకు విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ మాజీ చైర్‌పర్సన్ చాట్ల సుజాత, ప్రిన్సిపాళ్లు గౌరీశంకర్, జయ, సందీప్, ప్రకాశ్, నీలిమ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కాశీబుగ్గ: తాళ్లబద్రలో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కర్రి మాధవరావు, నాయకులు కోరాడ శ్రీనాథ్, కంసు నీలకంఠం, బమ్మిడి శశిభూషణ్, లంకాన లక్ష్మణ, రామారావు, నారాయణరావు, మురళీ, బాలకృష్ణ పాల్గొన్నారు.

స్వాగత సంబరం


కాశీబుగ్గ: కొత్తపల్లి రమేష్ ఆచారి సుద్దముక్కపై రూపొందించిన 2024 లోగో


కంచిలి: నూతన సంవత్సర ఆకృతిలో కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు


కవిటి: గొర్లెపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో రంగవల్లికల పోటీలు


ఆకట్టుకున్న నెమలిముగ్గు


కంచిలి: తాము తయారు చేసిన గ్రీటింగ్ కార్డులతో కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు

నూతన సంవత్సర వేడుకలకు అన్నివర్గాల వారు సన్నద్ధమవుతున్నారు. శనివారం పలు పాఠశాలల్లో ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలను రంగవల్లులతో తీర్చిదిద్దారు. ముగ్గులు, గ్రీటింగ్‌కార్డుల తయారీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్

అందరి సహకారంతోనే అభివృద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతోనే అభివృద్ధి పనులు పూర్తిచేయగలమని ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఐదు అంశాలపై చర్చించి ఆమోదించారు. జీరో అవర్లో వార్డు సమస్యలపై ప్రతి నెలా నిర్వహించిన సమావేశాల్లో తీర్మానాలు చేయడం, అయినా పనులు ముందుకు సాగకపోవడంపై మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిల్ సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్, రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నా అధికారులు కౌన్సిల్ సమావేశాలకు రాకపోవడం తగదన్నారు. శానిటేషన్ పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఉచిత మంచినీటి కుళాయి కనెక్షన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, కౌన్సిల్, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశయన క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

సోంపేట: శ్రీశయన చైతన్య దీపిక క్యాలెండర్‌ను సంఘ ప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీశయన కార్పొరేషన్ డైరెక్టర్ దేవాడ మోహనరావు, మాజీ ఎమ్మెల్యే శివాజీ, సంఘ ప్రతినిధులు దుద్ది వీర్రాజు, బీన ఆనంద్, దుద్ది శ్రీనివాస్, లోకనాథం, బల్ల జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో జీవనోపాధి


పెరటి కోళ్లు పంపిణీ చేస్తున్న ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి

వజ్రపుకొత్తూరు:

పెరటి కోళ్ల పెంపకంతో స్వయం శక్తి సంఘాల మహిళలకు జీవనోపాధి లభిస్తుందని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి అన్నారు. శనివారం వజ్రపుకొత్తూరు వెలుగు కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ పెరటి కోళ్ల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై పెరటి కోళ్లు పంపిణీ చేస్తుందని చెప్పారు. నాటు కోళ్లకు డిమాండ్ ఉన్నందున పెరటి కోళ్ల పెంపకం లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ కోశాధికారి యు.ఝాన్సీ, సీసీలు ఐ.ధనలక్ష్మీ, పి.మంగమ్మ, హైమావతి, ప్రమీల, సీఓ మోహన్, మీనా పాల్గొన్నారు.

కళింగపట్నం గ్రామస్తుల ఔదార్యం


సాయం అందిస్తున్న కళింగపట్నం గ్రామస్తులు

కంచిలి: మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానప్రస్థాశ్రమం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్ర భవనం నిర్మాణానికి కవిటి మండలం కళింగపట్నం గ్రామస్తులు రూ.25వేలు విరాళాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు గుళ్ల రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లీలాకుమారికి సత్కారం


లీలాకుమారిని సన్మానిస్తున్న ఎంపీపీ దానయ్య, నాయకులు

మందస:

వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా బల్ల లీలాకుమారి పార్టీకి మంచి సేవలు అందిస్తున్నారని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షులుగా పని చేస్తున్న లీలాకుమారి సేవలను గుర్తించి, జిల్లా కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో శనివారం హరిపురంలో ఘనంగా సన్మానించారు. హరిపురం ఎంపీటీసీ ఆనల అప్పన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బల్ల తిరుపతి రావు, బాలక విజయశ్రీ, తెప్పల జానకి, దున్న మల్లేశ్వరి, డొక్కరి హేమావతి, బేపల సుహాసిని, పార్వతి, గొలుసు చంద్రశేఖర్, వి.నెహ్రూ, కుప్పిలి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజు ఔదార్యం


బోరు తవ్విస్తున్న దృశ్యం

కాశీబుగ్గ : మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సొంత నిధులతో మంచినీటి బోరును ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు చినబాడాం పెద్దవీధి, ఎస్సీ వీధి మధ్యలో ఉన్న మండల పరిషత్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఎదురుగా శనివారం 120 అడుగుల మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. పుష్కలంగా నీరు రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ


ట్యాబ్‌లు అందిస్తున్న నాయకులు, ప్రిన్సిపాల్

కాశీబుగ్గ: స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న 39 మంది విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను శనివారం పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.వెంకటసతీష్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ బళ్ల రేవతీశ్రీనివాస్, ప్రిన్సిపాల్ కూచిపూడి విద్యాధర రావు, ఏటీపీ లఖినాన స్వాతి, ఇన్‌చార్జి హనుమంతు స్వప్నకుమారి, ఉపాధ్యాయులు ప్రమీలా, రాజ్యలక్ష్మి, రేవతి, పీఈటీ పి.వి. రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవ హెల్త్ కార్డుల పంపిణీ


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు/రూరల్: మండలంలోని పెద్దమురహరిపురం, రాజాంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ, ఎంపీడీఓ సీహెచ్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆయుష్మాన్‌భవ హెల్త్ కార్డులను శనివారం పంపిణీ చేశారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు జి.రామారావు, సర్పంచ్ పిట్ట గీతారాణి, ఏపీఎం కె.జాంబవతి, ఏపీఓ కేశవరావ పాల్గొన్నారు.

ల్యాండ్ సీలింగ్ భూమిపై విచారణ

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో సమస్యాత్మకంగా ఉన్న సర్వే నెంబర్ 399 ల్యాండ్ సీలింగ్ 30 సెంట్ల భూమిని గత నెల 3న పలాస ఆర్డీఓ డాక్టర్ భరత్ నాయక్ పరిశీలించిన నేపథ్యంలో శనివారం విచారణ చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇరువర్గాలతో మాట్లాడుతూ ప్రస్తుతం కోర్టులో విచారణ సాగుతున్నందున మరోమారు విచారణ చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ మీనాకుమారీ, ఉప తహసీల్దార్ గురుమూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం


కళావేదికను ప్రారంభిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తొలి ప్రాధాన్యమిచ్చారని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. ఉప్పలాం పంచాయతీ నడుమూరు ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కళావేదికను ఎంపీపీ శనివారం ప్రారంభించారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కామరాజు, తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ రామారావు, సర్పంచ్ బట్టి మాధవరావు, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, పార్టీ నాయకులు నూకరాజు, సిసింద్రీ, సూరాడ పాపారావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి


మాట్లాడుతున్న చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని చైర్మన్ బల్ల గిరిబాబు కోరారు. స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌లో అంశాలపై కాకుండా అక్షర దోషాలపై అధిక సమయం చర్చ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తాగునీరు, మురుగుకాలువలు, పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ.. ఇలా ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించినట్లు ప్రకటించారు. సమావేశంలో కమిషనర్ టి.నాగేంద్రకుమార్, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, ఫ్లోర్ లీడర్ వజ్జ బాబూరావు, కో–ఆప్షన్ బమ్మిడి సంతోష్, కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, పప్పల ప్రసాదరావు, గుజ్జు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆశ్రా ప్రతినిధులు, ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: వినియోగదారుల జాతీయ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని పలాసలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆశ్రా(అడ్వకేట్ అసోషియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్) జిల్లా కార్యదర్శి, న్యాయవాది జి.ఎం.ఎస్.అనిల్‌రాజ్, అధ్యక్షుడు డాక్టర్ గంజి ఎజ్రా హాజరై చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం హనుమంతు స్వప్న, ఉపాధ్యాయులు లఖిణాన స్వాతి, ప్రమీల, రేవతి, న్యాయవాదులు కట్టా పార్థసారథి, లఖినాన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పల్లెల ప్రగతి


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న పార్టీ నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: పల్లెల ప్రగతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ నాయకులు బగాది శ్రీకాంత్ దువ్వాడ శంకరరావు, గణేశ్వరరావు అన్నారు. నగరంపల్లి రోడ్డు నుంచి గుళ్లలపాడు మీదుగా శారదపురం వరకు రూ.98 లక్షలతో వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బగాది హరికృష్ణ, దువ్వాడ విష్ణు, తమ్మినాన బాలకృష్ణ, హేమాచలం తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్లు సహకరించాలి

కోటబొమ్మాళి: ధాన్యం కొనుగోలులో రైస్‌మిల్లర్లు రైతులకు సహకరించాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం రేగులపాడు పంచాయతీ పేటపాడుకు చెందిన రైతు సంపతిరావు వేమనరావు ఫిర్యాదు మేరకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో తర్లిపేటలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు. రైతు తెచ్చిన ధాన్యాన్ని నిబంధనల మేరకు సేకరించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆర్.హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు విధుల్లో చేరాలి


మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ

మందస:

అంగన్‌వాడీ సిబ్బంది విధుల్లో చేరి సేవలను కొనసాగించాలని పీడీ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతిశ్రీ, ప్రాజెక్టు అధికారి కె.వసుంధరాదేవి కోరారు. మందస ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ధర్నా విరమించి వెంటనే అంగన్‌వాడీ కేంద్రాలను తెరవాలన్నారు. ఇప్పటికే బీఎస్‌పురం, లొహరిబంద, వాసుదేవపురం, చిన్నలొహరిబంద కేంద్రాలను తెరిచామని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సీహెచ్‌వీ రామలక్ష్మి, బి.మంగమ్మ, యాక్టింగ్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పీఎస్ఈల తొలగింపులో అలసత్వం వద్దు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ భరత్ నాయక్

ఇచ్ఛాపురం రూరల్: ఓటర్ల జాబితా నుంచి ఫొటో సారూప్య (సీఎస్ఈ) నమోదులు, డేటా సారూప్య నమోదులు (డీఎస్ఈ) తొలగించడంలో అలసత్వం ఉండకూడదని పలాస ఆర్డీఓ డాక్టర్ భరత్ నాయక్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏఆర్వో, బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఒకే ఫొటోతో రెండు అంతకు మించి ఉన్న ఓట్లను తొలగించడం, సరి చేయడంలో నిర్లక్ష్యం తగదన్నారు. జనవరి 12 వరకు దరఖాస్తులు స్వీకరించి 22న పూర్తి స్థాయిలో ఓటర్ల జాబితా ప్రచురణ ఉంటుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ మీనాకుమారీ, ఎన్నికల ఉప తహసీల్దార్ బలివాడ శ్రీహరి పాల్గొన్నారు.

ఇంటింటా రామయ్య అక్షింతలు


ఈదుపురంలో అక్షింతలను ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో రామనామ సంకీర్తనల మధ్య ఇంటింటా అయోధ్య రామయ్య అక్షింతలు చేరాయి. శనివారం మేళతాళాల మధ్య స్థానిక బాహుదానది నుంచి ఊరేగింపుగా వెళ్ళి కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలు, శ్రీరాముని చిత్రపటం, ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, బొనమాళి బెహరా, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కంచిలి: జలంత్రకోట ప్రాథమిక పాఠశాలలో పని చేసి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయులను హెచ్ఎం త్రినాథ్ సాహు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సత్కారం అందుకున్న వారిలో రఘుమని మహంతి, జాకబ్ లిమ్మో, శరత్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కె.చిట్టిబాబు, జలంత్రకోట జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం భాస్కర్ మిశ్రా, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుమని మహంతి, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, సుదర్శన్ బెహరా, సీతారాం గౌడ, సునీల్, కృష్ణచంద్ర బెహరా, దుర్గాప్రసాద్ పాఢి తదితరులు పాల్గొన్నారు.